01ATP27F_01ATP27F.qxd 27-09-2024 PM 10:35 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 28 సెప్టెంబర్ 2024 పేజీలు : 04

మినిస్టర్ సవితమ్మ నోట శభాష్ ధీరజ్

- మొబైల్‌యాప్‌ను రూపొందించిన ధీరజ్ -మంత్రి చేతుల మీదుగా మొబైల్‌యాప్ ప్రారంభం

ల్యాప్‌టాప్ ద్వారా యాప్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి సవితమ్మ , యాప్ రూపకర్త విద్యార్థిని అభినందిస్తున్న మంత్రి

గోరంట్ల, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

గోరంట్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న గంధం ధీరజ్ తయారు చేసిన యాప్‌లో శ్రీసత్యసాయి జిల్లాలో గత వివిధ పర్యాటక ప్రాంత వివరాలు, వాటి ప్రాముఖ్యతను తెలుగు, ఇంగ్లీష్, హిందీ, కన్నడ, తమిళం భాషల్లో తెలియచేయడం జరిగింది. ఈ యాప్‌లో ఏయే పర్యాటక ప్రాంతం ఎంత దూరంలో వున్నదో ఒకే స్క్రీన్‌లో అన్ని పర్యాటక ప్రాంతాల యొక్క దూరాలను కూడా తెలియచేస్తుంది. ఆ ప్రాంతానికి రూట్ మ్యాప్ కూడా చూపిస్తుంది. అలాగే ప్రస్తుతం ధీరజ్ తయారు చేస్తున్న మరికొన్ని మొబైల్ అప్లికేషన్ గురించి తెలుసుకుని ధీరజ్‌ను రాష్ట్ర బిసి సక్షేమశాఖామంత్రి సవితమ్మ అభినందించడం జరిగింది. ఇంత చిన్న వయసులోనే ధీరజ్ చేస్తున్న కార్యక్రమాల గురించి తెలుసుకుని నీకు భవిష్యత్తులో ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని మంత్రి తెలియచేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో గంధం శ్రీధర్, బాలకృష్ణచౌదరి, పచ్చా అశోక్, తదితరులు పాల్గొన్నారు.

గత ఐదేళ్లలో నేషనల్ పార్కును సర్వనాశనం చేశారు

- వైసిపి తీరుపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం

కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎంపి, కలెక్టర్ తదితరులు ,నేషనల్ పార్కులో కలియ తిరుగుతున్న ఎమ్మెల్యే, ఎంపిలు

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

గత ఏళ్లలో వైసీపీ హయాంలో.. నేషనల్ పార్కును సర్వనాశనం చే శారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం శిల్పారామంలో ప్రపంచ పర్యటక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గు పాటితో పాటు ఎంపి అంబికా లక్ష్మినారాయణ, జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, ఐఏ ఎస్,టూ రిజం అధికారులు, అర్కియాలజీ అధికారిని రజిత, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పర్యటక దినోత్సవ ప్రాము ఖ్యతను తెలియ జేస్తూ కొన్నికార్యక్రమాలు కూడా ఇక్కడ నిర్వహిం చారు. ఎమ్మెల్యే, ఎంపి నేషనల్ పార్కు మొత్తం తిరుగుతూ అక్కడి పరిస్థితులు తెలు సుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడు తూ.. 2014 నుంచి 19లో నేషనల్ పార్కు అద్భుతంగా ఉండేదని ఇది ఒక పర్యటక ప్రాంతం గా మారిందన్నారు. కానీ వైసీపీ వచ్చాక దీనిని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. కనీసం మొక్కలను బ్రతికించే పరిస్థితి కూడా ఇక్కడ లేదన్నారు. నేషనల్ పార్కుకు కచ్చితంగా పూర్వ వైభవం తెస్తామని, ఇప్పటికే 10 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. మరోవైపు అనంతపు రం చెరువు కట్టను ఒక ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేస్తామ న్నారు. ఇది నగరవాసులకు ఆహ్లాదకర ప్రాంతంగా మారుస్తామన్నారు. ఇప్పటి కే కలెక్టర్ దృష్టికి అన్ని అంశాలు తీసుకెళ్తామని, త్వరలోనే ఇందుకు సంబంధించిన నిర్ణయాలు తీసు కుంటామన్నారు. మరోవైపు ఎంపి అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పర్య టక రంగం పూర్తిగా దెబ్బతినిందని అన్నారు. టూరిజంని వైసీపీ ప్రభుత్వం అసలు ఏ మాత్రం పట్టించుకోలేద న్నారు. ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం శిల్పా రామమే నని అన్నారు. ఇక్కడ పిచ్చి మొక్క లు, కంపమొ క్కలు పెరిగి పందులకు ఆవాసంగా మారిం దన్నారు. ఐదేళ్లలో అధికారులు ఏం చేశారో అర్థం కావడం లేదన్నారు. శిల్పా రామంని ఒక్క సాంస్కృతిక కేంద్ర ంగా మారుస్తామన్నారు. ప్రతి శని, ఆదివారాల్లో ఇక్కడ సంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించే విధం గా ప్రణాళిక చేస్తున్నట్లు వివరిం చారు. అనంతపురంచెరువు కట్టను బుక్కరాయసాగర్ పేరుతో ఒక పర్యటక ప్రాంతంగామార్చే ప్రణాళి క చేస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ బోటింగ్ వంటివి ఏర్పాటు చేసి, ట్యాంక్‌బండ్‌తరహాలో ఒక అంద మైన ప్రదేశంగా మారుస్తామని ఎంపి అంబికా అన్నారు. అనంత పురం జిల్లా టూరిజం శాఖ వారి హెరిటేజ్ టూ రిజం సర్క్యూట్, ప్రపంచ పర్యటక దినోత్సవం-2024 పోస్టర్లను ఎంపి, ఎమ్మెల్యేల తో కలిసి జిల్లా కలెక్టర్ ఆవి ష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ, అనంతపురం అసిస్టెంట్ కలెక్టర్ బి.వి నూత్న, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డివి ఈఓ వెంకటరమణ నాయక్, జిల్లా టూరిజంఅధికారి జయకుమార్ బాబు, ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ అధికారి రజిత, అనంతపురం రూరల్ తహశీల్దార్ హరి బాబు, పర్యటక శాఖ సిబ్బంది, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ, బిసిసెల్ రాష్ట్ర అధికా ర ప్రతినిధి దళవాయి వెంకట రమణ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫజరోజ్ అహ్మద , తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మినరసింహా, జనసేన నాయకుడు అంటే ఈశ్వరయ్య, క్లస్టర్ ఇన్‌చార్జ్ వన్నూరప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, నాగభూ షణ, భక్త వత్సలం నాయుడు, బోయపాటి బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఎక్కడా నీటి సమస్య రాకూడదు

- అధికారులకు సూచించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

మాట్లాడుతున్న సత్యకుమార్ యాదవ్

ధర్మవరం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

అన్ని శాఖల సహకారంతో ధర్మవరం నియోజకవర్గాన్ని ఆదర్శ వంతంగా తీర్చి దిద్దడానికి కృషి చేస్తానని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం ధర్మవరం ఎన్డీయే కార్యాలయంలోని సమావేశ మందిరంలో ధర్మవరం నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి చేపట్టవలసిన కార్యక్ర మాల ప్రణాళికలపై సంబంధిత జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి, మండల స్థాయి, అధికారులతో మంత్రి సమీక్షసమావేశం నిర్వహించారు. డివిజన్ స్థాయి, మండల స్థాయి, అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. డిఆర్‌డిఏ పిడి నరసయ్య, డిడబ్ల్యూఎంఎ పిడి విజయేంద్ర ప్రసాద్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. సంబంధిత శాఖల అధికారులతో శాఖల వారీగా నియోజకవర్గంలో ఉన్న స్థితిగతులను మంత్రి విద్య, వైద్య, నాడునేడు, అమృత, విద్యుత్ శాఖ, ఇరిగేషన్ శాఖ, తాగునీటి సమస్యపై పంచాయితీ రాజ్ శాఖ అధికారులు సమస్యల గురించి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి స్పందించి నియోజకవర్గంలో ఎలాంటి సమస్యల గురించి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి స్పందించి నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో వాటిని పరిష్క రించడానికి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని, సంబంధిత అధికారులు ప్రణాళిక నివేదికలు అందజేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ కూడా తాగునీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కడెక్కడ తాగునీటి పైపులు లీకేజ్ ఉన్నాయో వాటిని గుర్తించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని, అధికారులకు ఆదేశించారు. ఉపాధి పనులపై కూలీలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. 15వ ఫైనాన్స్ నిధులు ఎలా ఖర్చు పెడుతున్నారు. ఏ రంగాలకు ఎలా అమలు చేస్తున్నారో.. నివేదికల రూపంలో మంత్రికి అందజేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాట జల జీవన్ మిషన్ పనులు పూర్తి చేయడానికి అధికారులను ఆదేశజంచారు.

ధర్మవరం నియోజకవర్గ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం :

ధర్మవరం నియోజకవర్గంలో నాలుగు మండలాలు, 208 గ్రామాలు ఉన్నాయని గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య విభాగం సిడబ్ల్యూఎస్ పథకాల ద్వారా ఈ గ్రామాల ప్రజలకు సురక్షిత నీరు అందజేయాలని తెలిపారు. 2024 నాటికి ప్రతి గ్రామీణ కుటుంబానికి వ్యక్తిగత ట్యాప్ కనెక్షన్ అందించడం లక్ష్యంగా జల్ జీవన్ మిషన్ పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయితీ రాజ్, నేషనల్ హైవేస్, ఎంపిడిఓ, ఆర్ అండ్ బి మెడికల్ డిపార్ట్‌మెంట్, ఎలక్ట్రిసిటీ అధికారులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేయాలి

- నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

జిల్లాలో పారిశ్రమిక రంగాన్ని పటిష్టం చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో 50వ జిల్లా పరిశ్ర మల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపన కు అవసరమైన ప్రోత్సాహం అందించాలన్నారు. జిల్లాలో ఉపాధి అవకాశాలు సృష్టించే తయారీ, సేవారంగ పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పించా లన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలను అన్ని రకాలుగా ప్రోత్స హించాలన్నారు. సింగల్ విండో పోర్టల్‌లో పారిశ్రామికవే త్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమ యంలో ఆమోదించవలసిందిగా పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు, ఫ్యాక్టరీస్, ఫైర్ అధికారులను ఆదేశించారు. పిఎంఈజిపి పథకంద్వారా రుణంమంజూరు అయిన యూనిట్లు అన్గ్రౌండ్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎల్‌డిఎం, జిల్లా పరిశ్రమల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వాడుకలో లేని ప్రభుత్వ భవనాలను జిల్లాలోని నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షన ఇవ్వడానికి ఉపయోగించాలని కోరారు. జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు శేషాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలోని డి.హీరేహాల్ మండల సమీపంలో స్టీల్ బేస్ట్ తయారీ పరిశ్రమలు స్థాపించడానికి అవకాశం వుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో 2023-27 ఇండస్ట్రియల్ పాలసీలో 23 యూనిట్లకు గాను 340.17 లక్షల రూపాయల సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ, ఇన్‌చార్జ్ జిల్లా పరిశ్రమల అధికారి రాజశేఖ ర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి ఉమామహే శ్వరమ్మ, నగరపాలక సంస్థ కమీషనర్ జి.నాగ రాజు, ఫ్యాక్టరీస్ డిడి శ్రీనివాసులునాయక్, మైన్స్ అండ్ జియాలజీ డిడి వెంకటేశ్వర్లు, కమర్షియల్ ట్యాక్స్ డిప్యూటి కమీషనర్ మురళిమనోహర్, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సంపత్‌కుమార్, డిటిసి వీర్రాజు, ఏపిపిసిపి ఈఈ మునిప్రసాద్, డిపిఒ ప్రభాకర్‌రావు, ఫ్యాక్టరీస్ డిప్యూటి చీఫ్ ఇన్‌స్పెక్టర్ కేశవులు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, ఏపిఐఐసి జెడ్ఎం సోనీ, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, ఏపిఎస్ఎస్‌పి బిఎం మహేష్, డ్రగ్స్ ఎడి రమేష్‌రెడ్డి, డిహెచ్ఓ నరసింహారావు, ప్యాప్సియా ప్రతినిధి నాగరాజు, డిక్కీ ప్రతినిధి చిన్నవెంకటేష్, ఎస్ఎఎస్‌పి సిఐ ప్రతినిధి రాజ్‌కుమార్, ఏపికెవిఐబి ప్రతినిధి వెంకటరమణ, ఎస్‌సి కార్పోరేషన్ ఈడి సారయ్య, బిసి కార్పోరేషన్ ఈడి సుబ్రమణ్యం, నెడ్‌క్యాప్ అభివృద్ధి అధికారి కిషోర్‌రెడ్డి, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, గ్రౌండ్‌వాటర్ డిడి తిప్పేస్వామి, తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణ చట్టాలపై మహిళలు, చిన్నారులు అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా ఎస్పీ పి.జగదీష్

మాట్లాడుతున్న ఎస్పీ పి.జగదీష్

అనంతపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి

మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులను నియంత్రించాలంటే ప్రతి ఒక్కరూ మహిళా రక్షణ చట్టాలపై అవగాహన అవసరమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లావ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలోగల పాఠశాలలు, కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఎస్సై, ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు సిబ్బందితో కలిసి మహిళా చట్టాలు, చిన్నారుల రక్షణ చట్టాలు (పిఓసిఎస్ఓ), సైబర్ నేరాలు (సివైబి ఇఆర్ సిఆర్ఐ ఎంఈఎస్) వాటి భారిన పడకుండా తీసుకోవాల సిన జాగ్రత్తలు గూర్చి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అభం శుభం తెలయని చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడే వారికి ఫోక్సో చట్టం ప్రకారం జీవిత ఖైదు వంటి కఠిన శిక్షలు పడే అవకాశ: ఉందని వివరించారు. ఇంట్లో పాఠశాలల్లో వీధుల్లో పొరుగువారితో ఎదురయ్యే వేదింపులు అసభ్య ప్రవర్తన గురించి నిర్భయంగా తల్లిదండ్రులకు తెలియ చెప్పి వారి నుంచి మొదట రక్ష ణ పొందాలని తెలిపారు.

ఎలాంటి వాటిని నేరుగా పరిగణిస్తాము, ఎదుటి వారు మనతో మెలిగే విధానం బట్టి వారు ఏ విధమైన ఆలోచనతో మనతో ప్రవర్తిస్తున్నా రు..? మన శరీరాన్ని తాకే విధానం బట్టి గుడ్ టచ్ బ్యాడ్‌టచ్ అంటే ఏమిటి, నేర ప్రవృత్తి కలిగిన మనతో మెలుగుతున్నారా..? లేదా మంచి ఆలోచనతో మనతో ఉంటున్నారా.. విధంగా స్పర్శను బట్టి అంచనా వేయ వచ్చు అనే దానిపై అవాహన కల్పించారు. అంతేకాక చదువుకు నే ప్రాంతంలో బంధువుల ఇళ్లవద్ద, మన చుట్టు పక్కల ప్రాంతాలలో మనతో అసభ్యంగా ప్రవర్తిం చేవారుఎవరు, వారినుంచి మనల్ని మనం ఏవిధం గా రక్షి ంచుకోవాలి, అలా ఎవరైనా మనపై దాడికి పాల్పడితే పోలీసుల నుంచి రక్షణ ఏ విధంగా పొందాలి అనే అంశాలపై పూర్తి చైతన్యం కల్పించారు. మహిళలు, విద్యార్థులు మౌనం వీడి ముందుకు వచ్చి వారిసమస్యలను పరిష్కరించుకో వాలి. మీరు ఎదుర్కొంటున్న సమస్యను ధైర్యంగా చెప్పినప్పుడే పూర్తి భద్రత అంది ంచగల మని విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపారు. అనంతపురం జిల్లా పోలీసు వారు మీకు తోడుగా ఉన్నారని ఎలాంటి సమస్య అయినా హెల్ప్‌లైన్ నెంబర్ డయ ల్ 100/112 నెంబర్లకు తెలియజేసి తక్షణ రక్షణ పొందవచ్చని అవగాహన కల్పించారు.

పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

-జిల్లాకలెక్టర్ టి.ఎస్.చేతన్ -ఘనంగా పర్యాటక దినోత్సవ వేడుకలు

పర్యాటక కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్లు

శ్రీసత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి జిల్లా నందు పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి సాయిఅరామం నందు జిల్లా పార్యటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చిన పర్యాటక దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్‌లు ముఖ్యఅతిథులుగాపాల్గొన్నా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యాటకం, శాంతి అనే థీమ్‌తో వరల్డ్ టూరిజం డే (అంతర్జాతీయ పర్యాటక దినోత్స వం)ను నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా పర్యాటక శాఖ14 ప్రదేశాలలో 22పర్యాటక ఆస్తులను అభివృద్ధి చేసిందని, దీని అంచనా మొత్తం 14.61 కోట్లు కాగా, అందులో 13 వివిధ ఆస్తులు వినియోగంలో ఉన్నట్లు తెలియజేశారు. 2014 నుండి 2019 వరకు పెనుకొండలో ఉన్న కుంభకర్ణ విగ్రహం పునరుద్ధరణ, శ్రీకృష్ణదేవరా యల విగ్రహం వద్ద లైటింగ్,ల్యాండ్‌స్కేటింగ్, ప్రవేశ తోరణం, లేపాక్షి జటాయువుథీం పార్క్, పర్యాటక సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నా రు. అలాగే జిల్లాలో కర్ణాటక,తమిళ నాడు నుండి కూడా పర్యాటకులువిచ్చేస్తుంటారన్నారు. మడక శిర ప్రాంతాలలోని హేమావతి,రత్నగిరి కోటప్రాం తాలనుకలుపుతూ పర్యాటక భవనాన్ని కోటి రూపాయలతో నూతనంగానిర్మించి ఈమధ్యకాలం లో ప్రారంభించడం జరిగిందన్నారు. పెనుకొండ, గగన్ మహల్, లేపాక్షి ఆలయం, కదిరి లక్ష్మినరసింహస్వామి ఆలయం, గొరంట్ల మాధవ రాయ ఆలయం, యోగివేమన సమాధి, తిమ్మమ్మ మర్రిమాను, తదతర పర్యాటక కేంద్రాలు జిల్లాకు తలమానికంగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయన్నారు. లేపాక్షికి యునెస్కో గుర్తింపు లభించిందన్నారు. ఈ సందర్భంగా ధర్మవరంచేనేత, నిమ్మల కుంటలో తోలుబొమ్మలాట ప్రదర్శన, రాంజపేటకు చెందిన సుజన్ ఆధ్వర్యంలో మ్యాజిక్ షో తదితర కళా ప్రదర్శన కార్యక్రమాలు ఆహుతులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా గాండ్లపెంటకు చెందిన గౌతమ్ అనేవ్యక్తి పర్యాటక పోస్టర్ డిజైన్ చేసినందుకు ప్రోత్సహిస్తూ ప్రభుత్వం ద్వారా రూ.10 వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి జయకుమార్ బాబు, పర్యాటక కౌన్సిల్ సభ్యులు పద్మనాభం, జ్యోతికేశవ, డిఎఫ్ఓ చక్రపాణి, జిల్లా పర్యాటక మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బంధీ చర్యలు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్‌పిలు ,హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారణకు పకడ్బంధీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి క్రయిమ్ సెటిల్మెంట్ కమిటీ, రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. జిల్లాలో 37బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని అక్కడ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని రోడ్డు ప్రమాదాలు, మరణాల ను తగ్గించాలన్నారు. బ్లాక్ స్పాట్లలో లైటింగ్ బోర్డు, సిగ్నల్ లాంటివి ఏర్పాటు చేయడం జరిగిందని ఇంకనూ ఎక్కడైనా చేయవలసి వుంటే ఇందుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ఇక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం వుందని సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్‌జిఒలు రాబోయే రోజుల్లో ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాల న్నారు. నగరంలో 40 సిసి కెమెరాలను ఇన్‌స్టాలే షన్ పూర్తి చేయాలని, దాని ఫీడ్ పోలీసు, జిల్లా కంట్రోల్ రూమ్‌లోకి రావాలన్నారు. నగరంలో తపోవనం, సాక్షి ఆఫీస్ రూట్‌లో లైటింగ్ ఏర్పాటు, కళ్యాణదుర్గం రోడ్డులో లైట్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేషనల్ హైవే హెల్ప్‌లైన్ నెంబర్ 1033పై అవగాహన కల్పించాలన్నారు. జాతీయ రహదారులపై ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై అవగాహన కార్యక్రమాలు చేపట్టే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా ఎస్‌పి జగదీష్ మాట్లాడుతూ నేషనల్ హైవే అధికారులు, ఆర్‌అండ్‌బి అధికారులతో కలిసి బ్లాక్ స్పాట్లను పర్యవేక్షించడం జరుగుతుందని ఆ ప్రదేశాల్లో తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డిటిసి వీర్రాజు, అనంతపురం డిఎస్‌పి శ్రీనివాస్, ట్రాఫిక్ సిఐ రఘుప్రసాద్, ఏపిఎస్ఆర్టీసి ఆర్ఎం సుమంత్, జిల్లా సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి ఎస్ఇ ఓబుల్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి, నేషనల్ హైవే అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఎన్‌జిఒలు, తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షాపై రాళ్లు వేయించిన చరిత్ర చంద్రబాబుది

- రాజకీయం కోసం దేవున్ని వాడుకోవడం సిగ్గు చేటు - రేపు అన్ని దేవాలయాల్లో పూజలు : అనంత వెంకటరామిరెడ్డి



మాజీ ఎంఎల్ఏ అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

గతంలో ప్రస్తుత కేంద్ర హోం మంత్రి అమిత్‌షాపై తిరుపతిలో తన స్వార్థం కో సం రాళ్లు వేయించిన చరిత్ర చంద్రబాబునాయుడుదని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. తన నివాసంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ అధ్యక్షులు వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి తిరుమల పర్యటనకు వెళ్తుంటే డిక్లరేషన్ పేరుతో డ్రామా చేస్తూ అడ్డుకునే ప్రయత్నం చేయడం అ ప్రజాస్వామికం అన్నారు. గతంలో ముఖ్యమంత్రి హోదాలో ప్రతిపక్ష నేత హోదాలో వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి తిరుమలకు వెళ్లారని ఇప్పుడు ఏమన్నా తొలిసారిగా తిరుమల వెళ్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా ప్రధానిమోదీతోపాటు వైఎస్.జగన్ తిరుమల దర్శనానికి వెళ్లారని,నాడు బిజెపి నేతలకు డిక్లరేషన్ గుర్తుకు రాలేదా అని ఆయన ప్రశ్నించారు. తన స్వార్థ రాజకీయాల కోసం చంద్రబాబుతోపాటు పవన్ కళ్యాణ్, బిజెపి నేతలు వెంకటేశ్వర స్వామిని వాడుకోవడం సిగ్గు చేటు అన్నారు. వంద రోజులపాలనలో కూటమి నేతలు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజలు ప్రశ్నిస్తారన్న భయంతో తిరుమల లడ్డు వ్యవహారాన్ని వాడుకుంటున్నారని విమర్శించారు. శ్రీవారి ప్రసాదాలకు వాడుతున్న నెయ్యి కల్తీ కాలేదని టిటిడి ఈఓ స్వయంగా చెబుతున్నప్పటికీ తమ స్వార్థం కోసం చంద్రబాబునాయుడు కల్తీ నెయ్యి వాడారని పదేపదే చెబుతుండటం సిగ్గు చేటు అన్నారు. చంద్రబాబునాయుడు లడ్డు వ్యవహారించిన తీరుకు నిరసనగా వెంకటేశ్వర స్వామి విశిష్టతను కాపాడేందుకు చంద్రబాబు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో శనివారం వైసీపీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైసీపీ ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన సూచించారు.

ప్రైవేట్ క్లినిక్‌లను తనిఖీచేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ

రాయదుర్గం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

ప్రైవేట్ క్లినిక్‌లను తనిఖీ చేస్తున్న డిఎంఅండ్‌హెచ్‌ఓ

పట్టణంలో అనుమతులు లేకుండా నడుపుతున్న ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రైవేట్ క్లినిక్‌ల పై శుక్రవారం డిఎంఅండ్‌హెచ్‌ఓ భ్రమరాంబదేవి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎటువంటి అనుమతులు లేకుండా రోగులకు వైద్య చికిత్సలు అందిస్తున్న క్లినిక్‌లపై సర్టిఫికేట్ల వివరాలను ఆరా తీశారు. సక్రమమైన ఆధారాలు లేకుండా ఉన్న రెండు ప్రైవేట్ క్లినిక్‌లతో పాటు ఒక మొలల ఆసుపత్రిని సీజ్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వం నుండి అనుమతులు లేకుండా ప్రైవేట్ క్లినిక్‌లు నడిపితే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. తప్పని సరిగా క్లినిక్‌లను నిర్వహించదలచిన వారు ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని ఆమె సూచించారు. డిఎంఅండ్ హెచ్‌ఓ వెనుక ఆరోగ్య విద్యా బోదకులు కెంచే లక్ష్మీనారాయణ, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్వే సమస్యల పరిష్కారం పై సమీక్ష

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న తహాసీల్దార్ అనిల్‌కుమార్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన త్వరలోనే జరగనున్న రెవెన్యూ గ్రామసభల్లో రైతుల భూముల సర్వేల సమస్యల పై వచ్చ ఆర్జీలను ఎలా పరిష్కరించాలన్న అంశాలపై తహాసీల్దార్ అనిల్‌కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. శుక్రవారం డి.హీరేహాళ్ మండల రెవెన్యూ కార్యాలయంలో తహాసీల్దార్ ఐఎస్ఓ శ్రీరాం ప్రసాద్, డిఐఎస్ సూర్యనారాయణరెడ్డి, మండల సర్వేయర్ రవితేజలతో కలిసి గ్రామ సర్వేయర్లతో రెవెన్యూ గ్రామసభల పై సమీక్ష సమావేశం జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సెల్ సిస్టంలో రైతుల నుండి రెవెన్యూ సమస్యలపై వచ్చే ఆర్జీలను సున్నితంగా పరిష్కరించే విధానాలను, అంశాలను, పద్ధతులను గ్రామ సర్వేయర్లకు సూచనలిచ్చారు. గత ప్రభుత్వ పాలనలో జరిగిన రీ సర్వేలపై గ్రామ సభల్లో రైతులే ఇచ్చే ఆర్జీలను సమస్యల వారీగా ఎలా విభజించాలి, వాటికి చూపాల్సిన పరిష్కారాలు తదితర అంశాలపై చర్చించారు. రైతుల భూమికి సంబంధించిన ఎఫ్‌లైన్స్, సబ్ డివిజన్స్, రీ సర్వేలో భాగంగా ఆన్లైన్ సబ్ డివిజన్ పై గ్రామ సర్వేయర్లతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సమావేశంకు డిప్యూటి తహాసీల్దార్ బసవకుమార్, ఆర్ఐ రామాంజినేయులు, గ్రామ సర్వేయర్లు హాజరయ్యారు.

సీతారాం ఏచూరి సంచికను విడుదల చేసిన శ్రీరామిరెడ్డి కార్మికులు

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 27 ప్రభాతవార్త,

సంచిక విడుదల చేస్తున్న దృశ్యం

మండంలోని శివాలయంవద్ద శుక్రవారం శ్రీరామి రెడ్డి తాగునీటి పథకం కార్మికులు సీతారం ఏచూరి సంచికను విడుదల చేశారు. సీఐటీయూ అనుబంధ కార్మికులు జనరల్‌బాడి సమావేశం నిర్వహించిన సమావేశంలో జిల్లా ట్రెజరర్ మండలఅధ్యక్షుడు వన్నూరుస్వామి మాట్లాడుతూ సీతారాం ఏచూరి కార్మికుల పట్ల ఎన్నో త్యాగాలు చేశారని అన్నారు. ఈ నెల 30 తేదీన కార్మికుల డిమాండ్ దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లాకలెక్టర్ కార్యాలయముందు నిరసన కార్యక్రమంకు ప్రతి కార్మికుడు పాల్గొని నిరసనకు సంఘీభావం తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తప్ప, నాగప్ప, రమేష్, తిప్పేస్వామి, హనుమంతరెడ్డి, ఎర్రిస్వామినాయక్, భీమప్ప, గోవిందు, తిప్పేస్వామి, లింగమయ్య పాల్గొన్నారు.

సభ్యత్వంవున్న ప్రతిఒక్కరూ ఈకేవైసి చేయించుకోండి మారుతి

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 27 ప్రభాతవార్త,

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మండల కేంద్రంలో శుక్రవారం భైరవానితిప్ప సహకార సంఘం కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ పిఐసి మారుతి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ సహకార సంఘం సభ్యత్వం పొందిన ప్రతిఒక్కరు ఈకేవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని అన్నారు. క్రాప్‌లోన్ తీసుకొన్న రైతులు తప్పనిసరిగా కంప్యూటీకరణ ఈకేవైసి చేయించుకోవాలని ఆధార్, 1బి, పట్టాదారు పాసుపుస్తకం, ఫోటో తీసుకొనివచ్చి మీ క్రాప్‌లోన్ కంప్యూటీకరణ చేసుకొవాలని అన్నారు.

బోరంపల్లి వాటర్ షెడ్ ఛైర్మెన్‌గా తలారి రామాంజినేయులు

కళ్యాణదుర్గం రూరల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

నూతనంగా ఎంపికైన వాటర్ షెడ్ ఛైర్మెన్ తలారి రామాంజినేయులుకు పూలమాలతో సత్కరిస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం బోరం పల్లి గ్రామ వాటర్ షెడ్ ఛైర్మెన్‌గా తలారి రామాంజినేయులు ఎంపిక చేయడం జరిగింది. శుక్రవారం ఉదయం గ్రామసభ ఏర్పాటు చేసి స్థానిక టిడిపి సీనియర్ నాయకులు మారెప్ప, మల్లికార్జున, శర్మన్, ఆదినారాయణరెడ్డి, గంగిరెడ్డి, గోపాల్, ఎర్రిస్వామి, మల్లయ్య, పవన్, బ్రహ్మయ్య, పాఠశాల ఛైర్మెన్ బోయ రామాంజినేయులు, డీలర్ రామాంజినేయులు, మీసేవ బాబు, గంగాధర తదితరుల ఆధ్వర్యంలో కమిటి ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మెన్‌గా తలారి రామాంజినేయులు, వైస్ ఛైర్మెన్‌గా గుండప్పాగారి ఎర్రిస్వామి, కమిటి సభ్యులు కట్టు మహేష్, గునిపల్లి శివశంకర్, బీ.బ్రహ్మయ్య, హరిజన చంద్రశేఖర్, బి. జానకి తదితరులను ఎన్నుకున్నారు. వాటర్ షెడ్ పథకం ద్వారా గ్రామాబివృద్ధికి ఉపయోగపడేలా నిధులను ఉపయోగిచేలా కార్యచరణ అందరిని కలుపుకుని ముందుకు వెళ్తామని నూతన ఛైర్మెన్ రామాంజినేయులు తెలిపారు. మాపై నమ్మకం ఉంచి కమిటిలో అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యేకి నూతన సభ్యులు ధన్యవాధాలు తెలిపారు.

ఈ సమయంలో జగన్ తిరుమల వెళ్లడం భక్తుల మనోభావాలు రెచ్చగొట్టడమే

- ఆప్ జిల్లా కన్వీనర్ బాబు

రాయదుర్గం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

ఆప్ జిల్లా కన్వీనర్ బి. వెంకటరమణ బాబు ఫైల్‌ఫోటో

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ జరిగి ప్రసాదాలు అపవిత్రం చేసిన వ్యవహారం ఒక పక్క కాక రేపుతోందని ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో దీనికి కారణం గత ప్రభుత్వం నిర్వాకమేనని, గత పాలకుల వ్యవహారశైలి కారణమని, నిందారోపణలు ఉన్న ఈ సమయంలో నిజా నిజాలు నిగ్గు తేలి ఆసలు దోషులు ఎవరో తేలేవరకు మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శనివారం తిరుమల వెళ్లడం మంచిది కాదని ఆప్ జిల్లా కన్వీనర్ బి. వెంకటరమణబాబు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి తిరుమల వెళ్లడం భక్తుల మనోభావాలను రెచ్చగొట్టడమేనని, సనాతన భారతీయ ధర్మాన్ని, సంస్కృతిని అవమానించడమేనన్నారు. ఈ అంశంపై యావత్ ప్రపంచ శ్రీవారి భక్తులు ఆవేశం మనోవేదనలో ఉన్నారని, జగన్ మోహన్‌రెడ్డి తిరుమల పర్యటనపై జనాగ్రహం ఉందని, ఈ సమయంలో కాదు కూడదని ఒకవేళ జగన్‌మోహన్‌రెడ్డి వెళ్ళితే శాంతి భద్రతల సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. కావున నిజా నిజాలు తెలి అసలు దోషులు ఎవరో తేలేవరకు ఈ వ్యవహారాన్ని జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయాలకు వేదికగా వాడుకోవడం మంచిది కాదని, పర్యటన రద్దు చేసుకోవాలని ఆయన సూచించారు. గొడవలు జరిగే అవకాశాలు ఉన్నాయని, తద్వారా శాంతి భద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఇలాంటి పర్యటనలకు అనుమతి ఇవ్వకుండా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని వీలైనంత త్వరగా తేల్చాలని, సిట్ దర్యాప్తు మరింత వేగవంతం చేయాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

ఐదు ఇసుక ట్రాక్టర్లు సీజ్

బెలుగుప్ప, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

పోలీసులు పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లు

మండల పరిధి లో కాలువవల్లి గ్రామంలో పెన్నా నదిలో ఇసుక తరలిస్తుండగా ఎస్ఐ శివ ఐదు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకు ని పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదుచేసి తహశీల్దారుకు అందజేస్తానని తెలిపారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

బెలుగుప్ప, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

మధ్యాహ్న భోజనాన్ని తింటున్న మండల అధికారులు

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిషత్ అధికారి రామచంద్ర మధ్యాహ్న భోజన తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని వారికి తెలియజేశారు. అందులో భాగంగా మధ్యాహ్న భోజనం కూడా హౌస్ అధికారి శివారెడ్డి, తెలుగుదేశం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మధ్యాహ్న భోజనాన్ని ఆరగించారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గోవర్ధన్‌కు ఘన సన్మానం..

శెట్టూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గోవర్ధన్‌కు శుక్రవారం ఎంపిపి, ఎస్.వడ్డే పాలెం పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయుడు గోరవ్దన్ విద్యా రంగంలో అనేక సేవలు అందించారని, పాఠ్యపుస్తకాలు రచనలను జిల్లాలో ఉపాధ్యాయులకు ఇచ్చే అనేక శిక్షణ కార్యక్రమాలు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో అనేక విద్యా రంగ కార్యక్రమాలు రూపొందడంలో పాల్గొన్నారు. వారి విద్యా రంగంలో చేసిన కృషికి ఏపిటిఎఫ్ కుందుర్పి మండల శాఖ ఆధ్వర్యంలో గోరవ్దన్‌కు పూలమాల వేసి దుశ్శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయనకు ఏపిటిఎఫ్ కుందుర్పి నాయకులు చిరు జ్ఞాపికను గొప్ప దేశభక్తుడు వివేకానంద స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి మండల ఏపిటిఎఫ్ నాయకులు, బిసి తిమ్మప్ప, బి.బొమ్మయ్య, యం.ఈరప్ప, యస్.మంజునాథ్, డి.రామకృష్ణ, నాగరాజు, వన్నూరు స్వామి, నాగరాజు, శ్రీనివాసులు, వినయ్, నరసింహమూర్తి, ఆదినారాయణ, యస్‌యల్‌యన్ ప్రసాద్, జగదీష్, ప్రభాకర్‌రెడ్డి, విష్ణు, సతీష్, మహేంద్రరెడ్డి, నవీన్, వన్నూరప్ప, సునీత, పద్మావతి, రాజకుళ్లాయమ్మ, హమీద, వాణి, ప్రశాంతి, రమ్య, సావిత్రమ్మలు ఉన్నారు.

మహేష్ కుటుంబానికి అండగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్

శెట్టూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్. ట్రస్ట్‌లో నిధులు లేకున్నా ఎన్ఆర్ఐ మిత్రుడు ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. శెట్టూరు మండలం కైరేవు గ్రామానికి చెందిన మహేష్(36) అనారోగ్యంతో వారం క్రింత మరణించారు. కుటుంబ పెద్ద మరణంచాక వారి కుటుంబం చాలా దయనీయ స్థితిలో ఉంది. ఇతనికి ముగ్గురు పిల్లలు కలరు. మహేష్ కుటుంబాన్ని ఆదుకోవానలి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్‌ను గ్రామస్తులు విన్నవించగా ట్రస్ట్‌వారు ఓ ఎన్ఆర్ఐకి వీరి కుటుంబ పరిస్థితులను వివరించగా మీ ట్రస్ట్ కార్యక్రమలు నిరంతరం చూస్తుంటానని తప్పకుండా సహాయం చేద్దామని ఆ కుటుంబాన్ని ఆదుకోవటానికి 2 లక్షలు ఇవ్వడానికి ముందుకొచ్చారు. 2లక్షలు మహేష్‌గారి కూతురైన్న జాహ్నవి పేరుమీద పోస్ట్ ఆఫీస్‌లో 5 ఏళ్లు కాలానికి డిపాజిట్ చేయించి కుటుంబ సభ్యులకు ఖాతాపుస్తకాలను గ్రామస్తుల సమక్షంలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్ అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ సురేష్, ట్రెజరర్ అబ్దుల్ వాహబ్ సెక్రటరీ హరి, సభ్యులు తిప్పేస్వామి సాయినాథ్, ఎం.ఎంస్.హనుమంతరాయుడు, యువకులు తిమ్మరాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో విద్యాభివృద్ధి

- త్వరలోనే మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం
- టిడిపి మండల కన్వీనర్ జయప్ప

లేపాక్షి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్

రాష్ట్రంలో తెలుగు దేశంపార్టీ పాలనలోనే విద్యాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ మండల కన్వీయర్ జయప్ప పేర్కొన్నారు. శుక్రవారం లేపాక్షిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మహబూబ్‌బాష అధ్యక్షతన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల కన్వీనర్ జయప్ప మాట్లాడుతూ టిడిపి పాలన ప్రారంభం నుండి విద్యకు పెద్దపేట వేసిందన్నారు. కార్పోరేట్‌స్థాయిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ల్యాబరేటర్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరి ఉన్నత స్థాయికి ఎదిగిన సంఘటనలు కోకొల్లలు వున్నాయన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించిన రోజే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యను అభ్యసించే ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభిస్తామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కిష్టప్ప, హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సిరివారం విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

లేపాక్షి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు

మండలంలోని సిరివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు రవిశంకర్, పిడి సంపత్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన లేపాక్షిలోని ఎంజెపి క్రీడామైదానంలో నియోజకవర్గం స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఇందులో సిరివారం ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక య్యారు. హైజంప్ అండర్-14 విభాగంలో సందీప్ మొదటి స్థానంలో నిలిచి గోల్డ్‌మెడల్ సాధించాడు. స్ఫూర్తి అనే విద్యార్థిని 100 మీటర్ల పరుగు పందెంలో రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించింది. అదేవిధంగా ఫుట్‌బాల్‌లో మంజునాథ్ అనే క్రీడాకారుడు ద్వితీయస్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించాడు. జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ఐ క్రీడాపోటీలకు వీరు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు రవిశంకర్, పిడి సంపత్‌కుమార్, ఉపాధ్యాయులు నాగరాజు, వెంకటేష్, రంగమ్మ, విద్యార్థినీ, విద్యార్థులు అభినందించారు.

పాఠశాల సమీపంలోనే దుర్గంధం

-ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, ప్రజలు

చిలమత్తూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

దుర్గంధం వ్యాపిస్తున్న ప్రదేశం

మండల కేంద్రంలోని ఉర్దూ పాఠశాల సమీపంలోనే పారిశుద్ధ్య చర్యలు చేపట్టకపోవడంతో ఆ ప్రదేశమంతా తీవ్ర దుర్గంధంగా మారింది. పంచాయతీ కార్యాలయం, ఆరోగ్య ఉపకేంద్రం వున్నా పరిశుభ్రత చర్యలు చేపట్టకపోవడంతో హోటళ్ల నుండి మిగిలిన పదార్థాలను, క్లీనిక్‌ల నుండి వ్యర్థాలను, టీ స్టాల్ నుండి పేపర్ గ్లాసులు, ఒకటికాదు రెండుకాదు డంపింగ్‌యార్డును తలపిస్తోంది. ముఖ్యంగా మూత్రవిసర్జనకు పేఅండ్ యూజ్‌టాయిలెట్లు లేకపోవడంతో ఈ ప్రదేశాన్ని ప్రజలు మూత్రవిసర్జనకు వాడుతుండడంతో దుర్గంధానికి విద్యార్థుల ముక్కుపుటాలు అదురుతున్నాయి. ముక్కులు మూసుకుని పాఠాలను వినాల్సి వస్తోంది. నేటికి పాలకులు ఈ సమస్యపై చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా ప్రజలు విద్యార్థులు, ప్రజలు పడుతున్న సమస్యలను గుర్తించి అధికారులు స్పందించి సదరు ప్రదేశంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టి పే అండ్ యూజ్ టాయిలెట్లను నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అటవీ రక్షణకై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు

-జిల్లానూతన డిఎఫ్ఓ చక్రపాణి

బుక్కపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

మీడియాతో మాట్లాడుతున్న నూతన డిఎఫ్ఓ చక్రపాణి

శ్రీసత్యసాయి జిల్లాలోని పారెస్ట్ రేంజ్‌ల నందు అటవీనంరక్షణ చర్యల్లో భాగంగా ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడతామని శ్రీసత్యసాయి జిల్లా అటవీఅధికారి చక్రపాణి తెలియజేశారు. జిల్లా డిఎఫ్ఓగా పనిచేస్తున్న రవీంద్రారెడ్డి బదిలీపై వెళ్ళగా, ఆయన స్థానంలో చక్రపాణినూతన డిఎఫ్ఓగా బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు శుక్రవారం నిర్వహించిన వీడ్కోలు, ఆహ్వాన సభలో ఇరువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన డిఎఫ్ఓ చక్రపాణి మాట్లాడుతూ, జిల్లాలో అంతంత మాత్రంగా ఉన్న అడవులను సంరక్షించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించడమే ఏకైక మార్గంగా తెలియజేశారు. ముఖ్యంగా గొర్రెలు, మేకలు, పశువుల కాపరులు, వనమూలికలను సేకరించే వ్యక్తులు చేసే పొరపాట్లు వల్ల వేసవికాలంలో అడవుల్లో మంటలు వ్యాపించి పెద్ద పెద్ద వృక్షాలు దగ్ధమైపోతున్నాయన్నారు. ఇలా అడవులకు నిప్పు పెట్టకుండా ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అందుకు తగ్గట్టు గ్రామగ్రామనచైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.

నూతన డిప్యూటీ తహశీల్దార్‌గా రామాంజినేయులు

కొత్తచెరువు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

డిప్యూటీ తహశీల్దార్ రామాంజినేయులు

మండల నూతన డిప్యూటీ తహశీల్దార్‌గా ఎం.రామాంజినేయులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన మడక శిర మండలం డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేస్తూ బదిలీపై కొత్తచెరువుమండలానికి రావడం జరిగింది. ఆయనకు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

రైతులకు ఉలవలు పంపిణీ

కంబదూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త


ఉలవలను అందజేస్తున్న దృశ్యం

మండలంలోని తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం మండల వ్యవసాయ శాఖ అధికారి జాఫర్ ఆధ్వర్యంలో రైతులకు ఉలవలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగ విత్తనం విత్తని రైతులు ఉలవలు సాగు చేసుకుని దిగుబడి సాధించుకోవాలన్నారు. పశువులు ఉన్న రైతుకలు ఉలవలు పంట ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పిహెచ్‌సి సెంటర్‌ను తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ...

రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

పిహెచ్‌సి సెంటర్‌ను తనిఖీ చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ఆవులదట్ల పిహెచ్‌సి సెంటర్‌ను శుక్రవారం డిఎంఅండ్‌హెచ్‌ఓ భ్రమరాంబదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెంటర్ పరిధిలో ఉన్న వైద్య బృందం సరిగ్గా పనిచేస్తున్నారా లేదా, సమయ పాలన పాటిస్తున్నారా లేదా, సరైన సమయంలో రోగులకు వైద్యం అందిస్తున్నారా లేదా, ఎల్లవేళ్లల సెంటర్‌లో అందుబాటులో ఉండి పనిచేస్తున్నారా లేదా అని వైద్యుల పనితీరుపై తనిఖీ చేసినట్లు తెలిపారు. అలాగే రికార్డులను పరిశీలించినట్లు ఆమె పేర్కొన్నారు.

శ్రీ లాలుస్వామి ముఖ ద్వారమునకు భూమి పూజ

కణేకల్లు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

తహాసీల్దార్ మరియు నాయకులను సన్మానిస్తున్న దృశ్యం

మండలంలోని ఎన్.హనుమాపురం గ్రామంనందు సుప్రసిద్ధమైన ఎంతో పవిత్రమైన దేవాలయం శ్రీ లాలూస్వామి దేవాలయం ఈ దేవాలయం ముఖద్వారమునకు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా కణేకల్లు మండల తహసీల్దార్ ఫణికుమార్, తెలుగుదేశం జిల్లా ఉపాద్యక్షులు వేలూరి మరియప్పలు విచ్చేశారు. భూమిపూజ కార్యక్రమం నిర్వహించి స్థానిక నాయకులు తహాసీల్దార్ ఫణికుమార్, టిడిపి నాయకులు వేలూరి మరియప్పలను శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఎన్.హనుమాపురం సర్పంచ్ జయరాంచౌదరి, ఎంపిటిసి నరేంద్రబాబు, రఘునాథ్ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.

నేడు ఆంజినేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

నేడు(శనివారం)డి.హీరేహాళ్ మండలంలోని మురడి ఆంజినేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైయస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ ఎం.వన్నూరుస్వామి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కావున మండలంలోని ఎంపిపి, జెడ్పీటీసీ, వైస్ ఎంపిపిలు, గ్రామ పంచాయితీ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పార్టీ వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరికి ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మల్లిపల్లి శ్రీ మహాలక్ష్మి చౌడేశ్వరీదేవి అలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

మల్లిపల్లిలో వెలసిన శ్రీ మహాలక్ష్మి చౌడేశ్వరీదేవి అమ్మవారు

మండల పరిధిలోని మల్లిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ మహాలక్ష్మి చౌడేశ్వరీదేవి అలయంలో అక్టోబర్-3వ తేది నుండి దసరా పండుగ సందర్భంగా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు అలయ ధర్మకర్త ధర్మవరం ఓబులేశు, అలయ కమిటీ అధ్యక్షులు ప్రకాష్‌బాబులు తెలిపారు. ఈ సందర్భంగా అక్టోబర్ 3వ తేదిన గురువారం శ్రీ గౌరీదేవి అలంకారంలోనూ, అలాగే 4వ తేది శుక్రవారం శ్రీ ధనలక్ష్మి , 5వ తేది శనివారం శ్రీ రాజరాజేశ్వరీదేవి, 6వ తేదిన అదివారం శ్రీ మీనాక్షి, 7వ తేది సోమవారం శ్రీ అన్నపూర్ణేశ్వరీదేవి, 8వ తేది మంగళవారం శ్రీ సంతానలక్ష్మి, 9వ తేది బుధవారం శ్రీ సరస్వతిదేవి, 10వ తేది గురువారం శ్రీ దుర్గాదేవి, 11వ తేది శుక్రవారం శ్రీ మహిషాసురమర్ధిని, 12వ తేది శనివారం శ్రీ మహాలక్ష్మి చౌడేశ్వరీదేవి అలంకారాలతీఓ అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతోనూ, పట్టు వస్త్రాలతోనూ అలంకరించి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి రోజూ

03ATP27_03ATP27.qxd 27-09-2024 PM 11:15 Page 1

బ్రిడ్జి ఓపెనింగ్‌కు పోరాడిన మీరా అభివృద్ధి గురించిమాట్లాడేది

- పేదల ఇంటి స్థలాల కబ్జాలు చేతనైతే ఆపండి - వైసీపీ నేతలు

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

గతంలో నగరంలోని రామ్‌నగర్ ఫ్లైవోవర్ బ్రిడ్జి ప్రారంభం కోసం ఎంపి, ఎమ్మెల్యే వర్గాలుగా విడిపోయి పోట్లాడిన టిడిపి నేతలు వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని వైసీపీ నేతలు విమర్శించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో కార్పోరేటర్ రహం తుల్లా, వై సీపీ నేతలు సతీష్‌లు శుక్రవారం విలేకర్లస మావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో నగరంలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి రూ.1045 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. అదే విధంగా రాజకీయాలకు కొత్త అయిన ప్పటికీ నగర మేయర్ మహ్మద్ వసీం సమర్థవంతంగా పని చేస్తున్నారన్నారు. అయితే టీడీపీ నేతలు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, నగర మేయర్ వసీంలపై విమర్శలు చేయడం సిగ్గు చేటు అన్నారు. గతంలో టిడిపి నేతలు నగరాభివృద్ధిని పూర్తిగా విస్మరించిన తీరు నగర ప్రజలందరికీ తెలుసన్నారు. నేడు నామినేటెడ్ పదవుల కోసం ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టిలో పడేందుకు మాజీ ఎమ్మెల్యే, మేయర్‌పై విమర్శలు చేస్తున్నారన్నారు. అయితే టిడిపి నేతలు గత వైసీపీ పాలనలో పేదల కోసం ఇచ్చిన 30వేల ఇళ్ల స్థలాల్లో కొన్ని చోట్ల కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపిం చారు. టిడిపి నేతలకు చిత్తశుద్ధి ఉంటే కబ్జాలకు గురవుతున్న పేదల ఇంటి స్థలాలను కాపా డాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా టిడిపి నేతలు దిగజారుడు విమర్శలు మానుకో వాలని సూచించారు. సమావే శంలో వైసీపీ నేతలు రియాజ్, హుస్సేన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసీపీ నేతలు

నిరాదార ఆరోపణలు మాని సూపర్ సిక్స్ హామీలను అమలు చేయండి

- వైసీపీ మహిళ నేతలు

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

టిడిపి మహిళా నేతలు అనంతపురం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి, నగర మేయర్ మహ్మద్ వసీంలపై చేస్తున్న నిరాధార ఆరోపణలు మాని మీరిచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసేందుకు పోరాడాలని వైసీపీ మహిళా నేతలు సూచించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో కార్పోరేటర్లు సాకే చంద్రలేఖ, హసీనాబేగం, మహిళా నాయకురాళ్లు తమ ర్తాజ్, శోభారాణిలు శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో టిడిపి పాలనలో ఎంపి, ఎమ్మెల్యే, మేయర్ వర్గాలుగా పని చేసేవారని అందుకు భిన్నంగా అనంత వెంకటరా మిరెడ్డి నాయకత్వంలో మేయర్ వసీం, పాలక వర్గం సమిష్టిగా పని చేసి నగరాభివృద్ధికి కృషి చేశారన్నారు. నగరంలో గత 40 ఏళ్లలో జరగని అభి వృద్ధి రూ.1035కోట్లతో ఐదేళ్ల లోనే అనంత వెంకటరామిరెడ్డి చేపట్టా రన్నారు. ప్రతి డివిజన్ లోనూ వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి కనిపిస్తోందన్నారు. మేయ ర్ వసీం, నగరాభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తుంటే దమ్మీ మేయర్ అని విమర్శించడం సమంజసం కాదన్నారు. గతంలో టిడిపి కార్పోరేటర్‌గా పని చేసిన బళ్లాపల్లవి ఐదేళ్లలో డివిజన్‌పరిధిలో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అదే డివిజన్‌లో తాము చేసిన అభివృద్ధి ఏమిటో నాతోపాటే వస్తే చూపిస్తామని పేర్కొన్నారు. టిడిపి మహిళ నేతలు ఇప్పటికైనా విలువలతో మాట్లాడాలని వారు సూచించారు.

మాట్లాడుతున్న వైసీపీ మహిళ నేతలు

నేడు శ్రీ గంగాభవాని దేవాలయంలో జరిగే పూజలకు హాజరు కావాలి

గాండ్లపెంట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు పార్టీ అధ్య క్షులు వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాను సారం మన కదిరి వైఎస్ఆర్‌సిపి ఇన్‌చార్జ్ మక్బుల్ అహ్మద్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 28వ తేది (శనివారం) రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాలలో జరిగే పూజల్లో పాల్గొనాలని వైఎస్ఆర్ సిపి పిలుపునిచ్చిందని కావున వైకాపా శ్రేణులంతా తూచా తప్పకుండా పాటిం చాలని మండల కన్వీనర్ మండల కన్వీనర్ గజ్జల రవీంద్రరెడ్డి తెలిపారు. కావున తిరుమల పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను, వెంకటేశ్వరస్వామి వైభవాన్ని, టిటిడి పేరు ప్రఖ్యా తలను వెంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను రాజకీయ దుర్బుద్ధితో కావాలని అబద్ధాలాడి, జంతువల కొవ్వుతో కల్తీ జరిగిందని జరి గినట్లుగా ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్లుగా అసత్య ప్రచారంతో ముఖ్య మంత్రి హోదాలో ఉన్న తిరుమలను తిరుమల లడ్డూను వెంకటేశ్వ రస్వామి విశిష్టతను అపవిత్రం చేసినందుకు, చంద్రబాబునాయుడు పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు గాండ్ల పెంట మండల కేంద్రంలోని శ్రీ గంగాభవాని సన్నిధిలో పూజ కార్యక్రమం ఏర్పాటు చేయ డం జరిగింది. కావున మండల ంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన వలసిందిగా కోరారు.

పూజా కార్యక్రమం ఇమేష్

ఐఐటి రాంచీలో ప్రవేశం పొందిన విజ్ఞాన్ పాఠశాల పూర్వ విద్యార్థి

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యను అభ్యసిం చిన పూర్వ విద్యార్థి విష్ణువర్ధన్ బజంత్రీ ఐఐటి రాంచీలో ప్రవేశం పొందాడు. శుక్రవారం విజ్ఞాన్ పాఠశాలలో ఈ సందర్భాన్ని పురస్కరించుకుని విష్ణువర్ధన్ తల్లిదండ్రులు విద్యా సంస్థల అధినేత మారగాని కుంట్ల ఫకృద్దీన్ దంపతులను దుశ్శాలువా, పూలమాలలతో అభినందించారు. విజ్ఞాన్ పాఠశాలలో నైపుణ్యంగల అధ్యాపకులతో క్రమ శిక్షణతో కూడిన విద్యాబుద్ధులు నేర్పడంతో మా కుమారుడు విష్ణువర్ధన్ ఐఐటి రాంచీలో ఈసిఈలో సీటు సాధించేందుకు ఎంతగానో ఉపయోగపడిందన్నారు. చక్కటి విద్యను అధించిన యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి తాము ఎళ్లవేళలా రుణపడి ఉంటామన్నారు. అనంతరం విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత యం ఫకృద్దీన్ మాట్లాడుతూ....తమ విద్యాసంస్థలో చదివిన విద్యార్థులు ఎందరో అనేక రంగాల్లో తమ ప్రతిభ చాటుతూ పాఠశాలకు కీర్తిప్రతిష్టలు తీసుకువస్తుడడం సంతోషం అన్నారు. నేడు విష్ణువర్ధన్ ఐఐటికి అర్హత సాధించడం తమకు మరింత ప్రేరణగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

పాఠశాల యాజమాన్యాన్ని సత్కరిస్తున్న విద్యార్థి తల్లిదండ్రులు

2బీసి హస్టల్ వార్డన్‌ను సస్పెండ్ చేయాలి

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త : మండలంలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతిగృహ అధికారి వసతి సదుపాయాలు, మెనూ పాటించడంతో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థులు మూకు మ్మడి హస్టల్ ముందు ఆందోళనా కార్యక్రమం నిర్వహించారు. హస్టల్‌లో తమకు నీల్లచారు, నీల్ల మజ్జిగ, నీల్ల సాంబారు చిమిడిపోయిన అన్నం వడ్డిస్తున్నారని విద్యార్థులు బహిరంగంగా తమ గోడు వెల్లబోసుకున్నారు. వార్డన్ మెనూ పాటించకుండా తన ఇష్టారీతిన శుచిశుభ్రత లేని వంటలు చేయిస్తూ తమను కడుపుమంటను మిగుల్చుతున్నాడన్నారు. కనుక హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని విద్యార్థులు డిమా ండ్ చేశారు. ఈ విషయమై ఏబిసిడ్క్ష్య బాలాజీని వివరణ కోరగా ఈ విష యం ఇప్పుడే తమ దృష్టికి వచ్చిందని విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

ఆందోళన చేపట్టిన విద్యార్థులు

నేడు రూరల్ దేవాలయాల్లో వైసిపి శ్రేణులు ప్రత్యేక పూజలు

అనంతపురం రూరల్,సెప్టెంబర్27ప్రభాతవార్త:

శ్రీ వెంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను రాజకీయ దుర్బుద్ధితో కావాలని అబద్ధాలా జంతువుల కోవ్వుతో కల్తీ చేయనిదాని చేసినట్లు అసత్య ప్రచారంతో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు నాయుడు, తిరుమలను,తిరుపతి లడ్డూను విశిష్టితను అపవిత్రం చేయడంతో ఈ అపవిత్రం తొలగిపోవడం కోసం రాష్ట్రంలోని ప్రతి వైసిపి ఎమ్మె ల్యేలు,ఎంపిలు,

ఎంపిపిలు,జెడ్పిటిసిలు,సర్పంచులు,ఎంపిటిసిలు,నాయకులు,కార్యకర్తలు వారి సమీపంలోని దేవాలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించాలని మాజీ సిఎం,వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునివ్వడంతో ఆయన పిలుపు మేరకు రూరల్ మండలంలోని వైసిపి శ్రేణులు శనివారం గ్రామాల్లోని దేవాలయాలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని మండల కన్వీనర్లు,సర్పంచులు, ఎంపిటిసిలు,నాయకులు, కార్యకర్తలు తెలిపారు.

అనంత తహశీల్దార్ కార్యాలయాలకు డీటీలు నియామకం

అనంతపురం రూరల్,సెప్టెంబర్27ప్రభాతవార్త:

అనంత రూరల్,అర్బన్ తహశీల్దార్ కార్యాలయాలకు డీప్యూటీ తహశీలార్లను నియామిస్తూ జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అనంత రూరల్‌కు డీప్యూటీ తహశీల్దార్‌గా,అర్బన్‌కు డి.రాజాను,అలాగే రూరల్ సీనియర్ అసిస్టెంట్‌గా యోగేంద్ర ప్రసాద్‌ను నియమించారు.

నూతన రీ సర్వే డిప్యూటి తహసీల్దార్‌గా మల్లికార్జున

తనకల్లు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

తనకల్లు మండల తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నూతన రీ సర్వే డిప్యూటి తహసీల్దార్ మల్లికార్జున బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భ ంగా నల్లమాడ నుండి తనకల్లు రీ సర్వే డిప్యూటి తహసీల్దార్‌గా బదిలీపై వచ్చారు. తనకల్లులో విధులు నిర్వపిస్తున్న రీ సర్వే డిప్యూటి తహసీల్దార్ నంబర్ పూలకుంటకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా రీ సర్వే డిప్యూటి తహసీల్దార్ మల్లికార్జున మాట్లాడుతూ ప్రజలందరికి అందుబాటులో ఉండి నా కర్తవ్యాన్ని నేను నెరవేరుస్తానని ఆయన తెలిపారు.

మల్లికార్జున

ఎమ్మెల్యే చోరవతో నీటి సమస్య పరిష్కరించిన ఎంపీడీవో శకుంతల...

నల్లచెరువు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

నల్లచెరువు మండల పరిధిలోని పంతుల చెరువులో గ్రామ పంచాయితీలోని ఇందుకూరు పల్లి గ్రామస్తులు నీటి సమస్య ఇబ్బందులకు గురి కావడంతో, పోయిన ఆగస్టు నెలలో గ్రామ సభలో నీటి సమస్యపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళగా, ఎమ్యెల్లే కందికుట ఆదేశాల మేరకు మండల పరిషత్ నిధులు మరియు పంచాయితీ నిధుల ద్వారా గ్రామంలో అక్కడక్కడ బోర్, మోటర్‌లు బిగించి నీటి సమమస్య పరిష్కరించి ఎంపీడివో శకుంతల ద్వారా పునర్ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో పంతుల చెరువు సర్పంచ్ స్వర్ణలత, రమణారెడ్డి, ఎంపిటీసి నారాయణస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిటి సమస్య పరిష్కరించిన ఎంపీడీవో శుకుంతల.

రైతులకు రుణమాఫీ చేయాలని తహసీల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు..

నల్లచెరువు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

ఖరీఫ్ సీజన్‌లో సకాలంలో వర్షాలు పడక రైతులు వేసిన పం టలు చేతికి అందక విలవిల లాడిపోతున్నారని, అన్ని రకాల రైతులు బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని నల్లచెరువు మండల కేంద్రంలో శుక్ర వారం సీపిఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జిల్లా రైతు సంఘం సభ్యులు తిరుమల కొండ శ్రీరా ములు, నల్లచెరువు మండల తహసీల్దార్ రవికుమార్‌కు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గత 29 ఏళ్ళుగా వ్యవసాయం తీవ్ర ఒడిదుడు కులకు లోనవుతోందన్నారు. కరువు విపత్తుల కారణంగా సకాలంలో వర్షాలు పడకపోవడంతో రైతులు పెట్టిన పంటలు పండకపోవడం, అంతో ఇంతో పండిన పంటలకు మార్కెట్‌లో గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రతీ ఏడాదిలాగే ఈ ఏడాదికూడా ఖరీఫ్ సీజన్లో రైతులు తమ పొలాలను దుక్కి చేసి ఎరువాక చేశారని, కానీ సకాలం లో వర్షాలు పడక పోవడంతో పంటలు పండక ఎరువాక సాగు చేయడానికి తెచ్చిన అప్పులను తీర్చడానికి రైతులు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళుతున్నా రన్నారు. ప్రభుత్వం లెక్కల ప్రకారం ప్రతి రైతుకు రూ. 2.50 లక్షల అప్పులున్నాయని, ప్రభుత్వ లెక్కలు చెపుతున్నాయని, రైతులు అప్పులు తీర్చలేక పోతున్నారన్నారు. ప్రభుత్వం ఇస్తున్న పావలా వడ్డి, సున్నావడ్డి కూడా సక్రమంగా రైతులకు అందలేకపోతోందన్నారు. అంతే కాకుండా జిల్లా వ్యాప్తంగా రైతులు సుమారుగా పాడి పశువులపై ఆధార పడిపాలను విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారని, పాలకు సరైన గిట్టుబాటు ధర లేక పాడి పరిశ్రమ రైతులు ఇబ్బందులు పాలు అవుతున్నారన్నారు. తక్షణమే జిల్లా వ్యాప్తంగా ఉన్న 32మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని, అన్నదాతల సాయం రూ.20వేలు ఇవ్వాలన్నారు. రైతులకు రెండు లక్షల వరకు రుణ మాఫీ చేయాలన్నారు. రైతుల వ్యవసాయ బోరు బావులకు మీటర్లు వద్దని, జిఒ నెంబర్ 22ను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం కార్యదర్శి వెంకటస్వామి, రైతులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

వాహనాలను తనిఖీ చేసిన ఎస్సై గోపి...

తనకల్లు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎన్ హెచ్ 42 జాతీయ రహదారిపై బిటిక్రాస్ వద్ద వెహికల్ చెకింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గోపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, వాహనాలకు రికార్డులు ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ఆటోలో ఓవర్‌లోడ్ వేయరాదని, అతి వేగంతో వాహనాలు నడపరాదని, సీట్ బెల్టు ధరించాలని వాహనదారులు ప్రతి ఒక్కరూ ఈ నిబంధనలు పాటించాలని, లేని యడల అపరాద రుసుము, జైలు శిక్ష అనుభవించక తప్పదన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి ఈ-చలాన్‌లు విధించడం జరుగుతుందని ఎస్సై గోపి తెలిపారు. అంతేకాకుండా మీ ఇంటిలో మిమ్మల్ని నమ్ముకున్న వారు, మీరు ఇంటికి వెళ్లే దాకా వాళ్లు ఎదురు చూస్తుంటారని, అందువలన మీరు గమ్యం చేరేదాకా ప్రతి ఒక్క రూల్స్ పాటించాలని, హెల్మెంట్ లేకుండా వాహనాలు నడిపితే ప్రమాదం జరిగితే తల కింద పడితే తలకు గాయం అయితే కోలుకోలేరని, కాలు, చెయ్యి విరిగితే కుట్టుకుంటుంది అందువలన ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని ఆయన తెలిపారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై గోపి

అంగన్‌వాడి కేంద్రాలు పరిశుభ్రతను పాటించాలి

- సూపర్‌వైజర్ విజయకుమారి

యాడికి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంఎ డిఒ సమావేశ భవనంలో శుక్రవారం అంగన్‌వాడి సూపర్‌వైజర్ విజయకుమారి ఆధ్వర్యంలో అంగన్‌వాడి కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్రాల్లో పుస్తకాలు వుంచుకునేందుకు ప్రత్యేక ర్యాకులు ఏర్పాటు చేసుకోవాలని, చిన్నారులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా చెత్తబుట్టలు కేంద్రాల్లో వుంచి వాటిని ఏ విధంగా ఉపయోగించుకోవాలో చిన్నారులకు తెలియచేసి వాటిని వినియోగించుకునేలా తీర్చిదిద్దాలని పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో యాడికి ప్రాంతీయ అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడి సూపర్‌వైజర్ విజయకుమారి

శరన్నవరాత్రుల ప్రత్యేక పూజలకు అనుమతులు మంజూరు

యాడికి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో శరన్నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు అనుమతులు మంజూరు చేయాలని దేవాదాయ కార్యదర్శి దుర్గప్రసాద్‌కు పెద్దమ్మతల్లి ఆలయ కమిటీ సభ్యులు వినతిపత్రం అందచేశారు. శుక్రవారం యాడికి శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో దేవాదాయ కార్యదర్శి దుర్గాప్రసాద్ పెద్దమ్మతల్లి ఆలయ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పెద్దమ్మతల్లి ఆలయం దేవాదాయశాఖలో చేరినందువల్ల గత రెండు సంవత్సరాల నుండి అమ్మవారి దూపదీప నైవేద్యాల కొరకు 5 వేలు ప్రతి నెలా మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆలయ కమిటీ వినతి మేరకు శరన్నవరాత్రుల సందర్భంగా పెద్దమ్మతల్లికి పూజలు నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని ఇఒ పలు సూచనలు, సలహాలు అందించారు.

ఆలయ కమిటీ సభ్యులతో సమావేశమైన ఆలయ ఇఒ దుర్గాప్రసాద్

రూ.60 వేలు చోరీ

యల్లనూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని పాతపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీదేవి అనే మహిళ ఇంటిలో చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు ఇంటిలోకి చొరబడి 60 వేల రూపాయల నగదు చోరీ చేసినట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీరామ్‌ప్రసాద్ తెలిపారు.

3 ఇసుక ట్రాక్టర్లు సీజ్

యల్లనూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని సింగవరం వద్ద వున్న చిత్రావతి నదిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 3 ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్ఐ శ్రీరామ్‌ప్రసాద్ తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి వాటిని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం - సిడిపిఒ

యల్లనూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని, గర్భవ తులు, బాలిం తలు, చిన్నా రుల ఆరోగ్య పరిరక్షణ సంక్షేమం తమ లక్ష్యమని ఐసిడిఎస్ సిడిపిఒ భారతి పేర్కొన్నారు. శుక్రవారం మండలం కేంద్ర లోని అంగన్ వాడి-1 సెంటర్‌లో నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారంతో పాటు నివాసాల్లో బలమైన ఆహారం తీసుకోవాలన్నారు. రక్తహీనత సమస్యకు దూరంగా వుండాలన్నారు. అలాగే బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజమణి, అంగన్‌వాడి టీచర్ కుళ్లాయమ్మ, విజయలక్ష్మి, శివకామిని, విజయ, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న సిడిపిఒ భారతి

ఆర్ఐగా చిన్ననారాయణమ్మ బాధ్యతలు

యల్లనూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆర్ఐగా చిన్ననారాయణమ్మ బాధ్యతలు చేపట్టారు. బదిలీల్లో భాగంగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఆర్ఐ హరి గుంతకల్లుకు బదిలీ అయ్యారు. ఆ స్థానంలో తాడిపత్రిలో విధులు నిర్వహిస్తున్న చిన్ననారాయణమ్మ యల్లనూరు ఆర్ఐగా బాధ్యతలు చేపట్టారు. రైతులకు అందుబాటులో వుంటూ వారి సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తామని ఆర్ఐ తెలియచేశారు.

చిన్ననారాయణమ్మ

జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

జ్వరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వుండాలని అర్బన్‌హెల్త్ సెంటర్ శ్రీనివాసపురం డాక్టర్ సయ్యద్ విద్యార్థులకు తెలియచేశారు. శుక్రవారం పట్టణంలోని 30వవార్డు భగత్‌సింగ్‌నగర్‌లోని ఎస్సి బాలికల వసతిగృహంలో హెల్త్‌క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డు కౌన్సిలర్ మల్లికార్జున ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ విద్యార్థినిలను పరీక్షించి తగు మందులను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ, తదితర జ్వరాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా మలేరియా సబ్‌యూనిట్ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దోమలు కుట్టడం వల్ల వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి హాస్టల్ వార్డెన్ సువర్ణరెడ్డి, శ్రీనివాసపురం ఆసుపత్రి సిబ్బంది, ఎఎన్ఎం, ఆశావర్కర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిపై విఆర్ఎ అత్యాచారయత్నం

పుట్లూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని ఎస్.గూడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థినిపై ఏ విఆర్ఎ అత్యాచారయత్నానికి పాల్పడినట్లు సమాచారం. ఈ విషయమై అధికారులు, పోలీసులు విచారణ చేస్తున్నారని, గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు.

తలుపుల తహశిల్దార్‌గా రెడ్డిశేఖర్

తలుపుల,సెప్టెంబర్27,ప్రభాతవార్త:

తలుపుల మండల తహశిల్దార్‌గా రెడ్డిశేఖర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.గతంలో అమడగూరు మండలంలో డిప్యూటి తహశిల్దార్‌గా విదులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఎటువంటి రెవెన్యూ సమస్యలు లేకుండా,ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా సిబ్బంది స్వాగతం పలికి సన్మానించారు.

నూతన తహశిల్దార్ రెడ్డిశేఖర్

అవార్డులు బాధ్యత పెంచుతాయి

- జేఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

అవార్డులు బాధ్యతను పెంచుతాయని జేఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు పేర్కొన్నారు. ముబాయిలో మేకింగ్ ఇండియా ఎంప్లాయిబుల్ కాన్ఫరెన్స్ అండ్ అవార్డ్స్ కార్యక్రమంలో భాగంగా అందించిన ఉత్తమ అవార్డును జేఎన్‌టియుఏ నుంచి డిఎపి ఆచార్య ఇటీవల అందుకున్నారు. ఈ సందర్భంగా విసి సుదర్శన్‌రావును శుక్రవారం కలిసి జేఎన్‌టియుఏకి మెమెంటోను అందించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ.. ఇండియా ఎంప్లాయర్ ఫోరం, ఇండియా ఎడ్యుకేషన్ ఫోరం సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో జెఎన్‌టియుఏ దేశ స్థాయిలో అవార్డులు రావడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో పని చేసి భవిష్యత్తులో మరిన్ని అవార్డులు వచ్చే దిశగా కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ కృష్ణయ్య, ఓఎస్‌డి విసి దేవన్న, డిఏపి ఆచార్య సత్యనారాయణతోపాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

29న పూర్వ విద్యార్థులు సర్వసభ్య సమావేశం

అనంతపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం జిల్లా కంబదూరు మండలం తిమ్మాపురంగ్రామం జిల్లా పరిషత్ జయం ఆదెప్ప సేవా మందిరం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు సేవా సంఘమును 2019లో ఏర్పాటు చేసుకొని, రిజిస్ట్రార్ చేయించుకొని 2019 నుండి అప్రతిహతంగా గత ఆరు సంవత్సరాలుగా పాఠశాలలో విద్యార్థులకు ప్ర

04ATP27_04ATP27.qxd 27-09-2024 PM 10:34 Page 1

సీఎం రిలీఫ్ ఫండ్.. నిరుపేదలకు కష్ట కాలంలో ఆదుకుంటోంది

- సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

సీఎం రిలీఫ్ ఫండ్ కష్టకాలంలో ఎన్నో కుటుంబాలను ఆదుకుంటోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రులలో ఆపరేషన్లు చేయించుకున్న బాధితులకు ఎమ్మెల్యే దగ్గుపాటి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న వారి వివరాలు.. కోసిన పల్లి వేణుగోపాల్ రూ.10545, దొక్కా కల్పన రూ.23920, పచార శశికళ రూ.101964, మారుతి ప్రసాద్ రూ.35,000, దూదేకుల రెహాన డా/ఆఫ్ సిద్దయ్య రూ.69,650లకు అర్బన్ టిడిపి కార్యాలయంలో చెక్కులు అందజేశారు. బాధితుల ఆరోగ్యపరిస్థితి గురించి దగ్గుపాటి ఆరాతీశారు. మరేదైనా కష్టం వస్తే.. తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. అనుకోకుండా పెద్ద జబ్బుల బారిన పడి.. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి లక్షల రూపాయలు ఖర్చు చేసుకుంటున్న వారు చాలా మంది ఉన్నారన్నారు. ఈ ఆర్థిక భారంతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలను ఆదుకోవడానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కులు అందించినట్టు చెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో అనంతపురం నగరానికి పెద్ద పీట వేశారన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండవీటి సుధాకర్‌నాయుడు, గంగారామ్, టిడిపి రాష్ట్ర కార్య దర్శిలు తలారి ఆదినారాయణ, రాయల్ మురళీ, బిజెపి రాష్ట్ర కార్యదర ఇశ లలిత్‌కుమార్, బిసి సెల్ రాష్ట్ర అధికార త్రిపి నిధి దలవాయి వెంకట నారాయణ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజ శ్విని, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిఎన్‌టియుసి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ మోహన్‌కుమార్, మాజీ కార్పోరేటర్ సరళ, తెలుగు మహిళ నాయకురాలు వడ్డే భవాని, టిడిపి నగర కార్యదర్శి చెరుకు తోట పవన్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు రహీం, బాబు, అశోక్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న దృశ్యం

శ్రీభాగ్ ఒడంబడికను అమలు చేస్తూ రాయలసీమలోనే హైకోర్టు ఏర్పాటు చేయాలి

- ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ

అనంతపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో

శ్రీ భాగ్ ఒడంబడికను అమలు చేస్తూ రాయలసీమలోనే హైకోర్టును ఏర్పాటు చయేలని (ఓపిడిఆర్) ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ అనంతపురం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు రజాక్, ఉపేంద్ర ఆఫీసులో మాట్లాడుతూ.. పత్రికలలో ప్రచురణ కోసం ప్రసార మాధ్యమాలలో ప్రచురణ కోసం.. రాయలసీమ ప్రాంతానికి చెందిన కర్నూల్ నగరంలో ఉన్నత న్యాయ స్థానంను ఏర్పాటు చేస్తామని రాయలసీమ ప్రాంత అభివృద్ధిలోనూ, వికేంద్రీకరణలో భాగంగా కర్నూలు న్యాయ రాజధానిగా ఏర్పాటు చేస్తామని గత వైఎస్ఆర్‌సిపి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చెప్పింది. ఇప్పుడు ఎన్డీయే కూటమి ప్రభుత్వం హైకోర్టు బెంచి మాత్రమే ఇస్తామని చెప్పడం రాయలసీమ ప్రజలకు వంచించడమే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గం, రాష్ట్ర శాసనసభ్యులు రాయలసీమ ప్రజల ఆకాంక్షను గుర్తించి రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు.

రాయలసీమలో ఆంధ్రప్రదేశ్ రాజధానిగాని, ఉన్నత న్యాయస్థానం (హైకోర్టు)గాని రాయలసీమ ప్రజలు ఏది కోరుకుంటే అది రాయలసీమలో ఏర్పాటు చేస్తామని చెప్పి మద్రాసు ప్రెసిడెన్సి రాష్ట్రంలో ఉన్న మద్రాసును వదిలి తమిళనాడు, కర్ణాటక ప్రాంతాలలో ఉన్న తెలుగు వారిని ప్రాంతాన్ని వదిలి కోస్తా వారితో కలిసి ఉందామని 1953లో ప్రత్యేక ఆంధ్రా రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. 1953 సంవత్సరంలో కర్నూలు పట్టణాన్ని రాజధానిగా ప్రకటించారు. అయితే విశాలాంధ్ర ఏర్పాటులో భాగంగా తెలుంగాణను కలుపుకున్న తెలుగు వారందరి కోసం కర్నూలులో ఏర్పాటు చేసిన రాజధానిని రాయలసీమ ప్రజలు చేసిన త్యాగం వల్ల రాజధానిని హైదరాబాద్‌కు 1956లో మార్చడం జరిగింది. అయితే 2014 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నుంచి విడిపోయిన తర్వాత 1953 సంవత్సరంలో ఉన్నటువంటి స్థితికి తిరిగి మన రాష్ట్రం రావడం వల్ల రాజధాని కర్నూలుకు రావాల్సి ఉంది కానీ ఏకపక్షంగా అమరావతిని రాజధానిగా ప్రకటించి అక్కడే రాష్ట్ర రాజధాని, హైకోర్టు ఏర్పాటును ప్రకటించడం జరిగింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రాజధాని కాకపోయినా హైకోర్టునైనా కర్నూలులో ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని ప్రస్తుత ప్రభుత్వం గుర్తించాలి. అదే విధంగా కర్నూలులో ఏర్పాటు చేసిన లోకాయుక్త, ఆంధ్రప్రదేశ్ మానవ హక్కుల కమిషన్, వక్ఫ్ ట్రిబ్యూనల్ శాశ్వత భవనాలు నిర్మించాలని, పూర్తిస్థాయి సిబ్బందిని, అధికారులను నియమించాలని, బ్యాంకు డెట్ రికవరీ ట్రిబ్యూనల్ ఇతర అన్ని న్యాయ సంబంధ ట్రిబ్యూనల్, ఆంధ్రప్రదేశ్‌లా యూనివర్సిటీలకు శాశ్వత భవనాలు నిర్మించాలని పూర్తి స్థాయి సిబ్బంది, అధికారులను నియమించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాయలసీమలో ఉన్న ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు శ్రీభాగ్ ఒప్పందాన్ని పక్కన పెట్టి రాయలసీమ ప్రజలకు ద్రోహం చేస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా శ్రీభాగ్ ఒప్పందం ప్రకారం రాయలసీమకు న్యాయం చేయాలని కర్నూలులో హైకోర్టు బెంచి కాదు పూర్తి స్థాయిలో హైకోర్టే కావాలి, రాయలసీమ ప్రజలను మరొక్కసారి మోసగించ వద్దు, రాయలసీమ ప్రజలకు వారి ఆకాంక్షలను ప్రస్తుత ప్రభుత్వం గుర్తించాలని ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు ప్రాంతీయ అసమానతలకు దారి తీయకుండా ఉండే విధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాయ కార్యదర్శిలు శంకరాంజినేయులు, జిసీ ప్రకాస్ కమిటీ సభ్యులు రాము శంకర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రజా హక్కుల పరిరోణ సంస్థ నేతలు

సీఎం చంద్రబాబుతో బుగ్గయ్య చౌదరి బేటి

అనంతపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అమరావతిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బి.బుగ్గయ్య చౌదరి దంపతులు శుక్రవారం కలిసి వారి కుమారుడు వివాహమునకు హాజరు కావాలని ఆహ్వానించారు. ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలో పార్టీ పరిస్థితి గురించి సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియవచ్చింది.

వివాహ పత్రికను సీఎంకు అంజదేస్తున్న బుగ్గయ్య చౌదరి

అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు

- సిఐ కౌలుట్లయ్య

శింగనమల, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

అనుమతి లేకుండా మండల పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ కౌలుట్లయ్య హెచ్చరించారు. గురువారం రాత్రి తనకు వచ్చిన సమాచారంతో సిఐ కౌలుట్లయ్య మండల పరిధిలోని పెద్ద జలాలపురం వంక వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు టిప్పర్లను, టిపర్లను లోడ్ చేయడానికి తెచ్చిన ఇటాచిని, ఇటాచీని క్యారీ చేయడానికి వచ్చిన లారీని, అక్కడ కాపలాగా ఉన్నటువంటి వ్యక్తులను, వారితోపాటు వారి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ కౌలుట్లయ్య తెలిపారు. ఈ దాడుల్లో నార్పల ఎస్ఐ, గార్లదిన్నె ఎస్సై, శింగనమల పోలీసు సిబ్బందితో కలిసి పాల్గొన్నట్లు వారు తెలిపారు.

స్వాధీనం చేసుకున్న ఇసుక టిప్పర్లతో పోలీసు సిబ్బంది

స్వాధీనం చేసుకున్న సుమో వాహనంతో పోలీసులు

జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు

ఎస్పీకి బొకేను అందజేస్తున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు

అనంతపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా ఎస్పీ పి.జగదీష్‌ని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ విభాగం డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషనర్ మునిస్వామి శుక్రవారం ఎస్పీ ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి శుక్రవారం తెలియజేశారు.

అధికారపార్టీకి స్వామి భక్తిని చాటుకున్న ఐకేపి ఏపిఎం నల్లప్ప

- ఏకంగా అధికారపార్టీ కార్యాలయంలోనే నాయకులకు నల్లప్ప సన్మానం

పామిడి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

అదేదో అధికారుల సమావేశం అనుకుంటున్నారా.. కాదండీ బాబూ.. సాక్ష్యాత్తూ అధికార తెలుగుదేశంపార్టీ కార్యకర్తల సమావేశం.. అక్టోబర్ 1వ తేది నుండి ప్రారంభం కానున్న ఆపార్టీ క్రీయాశీలక సభ్యత్వ నమోదుపై కార్యకర్తలను సన్నద్ధం చేసుకుంటున్న సమావేశంలో ఓ ప్రభుత్వ శాఖకు సంబందించిన అధికారి ఉన్నఫలంగా అక్కడ ప్రత్యక్షమై తన వీరవిధేయతను చాటుకుంటూ టిడిపి సీనియర్ నాయకులను సన్మానించటం సర్వత్రా చర్చానీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే... రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా పామిడి ఐకేపి ఏపిఎంగా విధులు నిర్వహిస్తున్న అరుణను పెద్దవడుగూరుకు బదిలీ చేసిన ఆశాఖ ఉన్నతాధికారులు రాప్తాడులో ఏపిఎంగా ఉన్నటు వంటి నల్లప్పను పామిడిలో నియమించినట్లు తెలుస్తోంది. దీంతో ఇక్కడ విధులు నిర్వహిస్తూ పెద్దవడుగూరుకు బదిలీ అయిన ఏపి ఎం అరుణ నాకు రాబోవు 2వ తేది వరకూ సమయం ఉందని అందునా నాకు ఇక్కడ నుండి రిలీవ్ అయ్యి పెద్దవడుగూరు వెళ్ళేందుకు ఇష్టం లేకపోవటంతో ఆమె రాప్తాడు నుండి పామిడికి ఏపిఎంగా బదిలీపై వచ్చిన నల్లప్పకు బాధ్యతలు అప్పగించటానికి విముఖత చూపిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇదిలావుండగా ఈరోజు (శుక్రవారం) మంచిరోజు కాబట్టి ఏపిఎంగా బాధ్యతలు చేపట్టడానికి వచ్చిన నల్లప్ప పనిలో పనిగా ఎలాగూ ఇచ్చాం.. కదా.. అని అధికారపార్టీ కార్యకర్తల సమావేశం జరుగుతున్న టిడిపి కార్యాలయానికి వెళ్ళి అక్కడ ఆపార్టీకి స్వామి భక్తిని చాటుకుంటూ ఏకంగా అధికారపార్టీ సమావేశంలోనే సీనియర్ నాయకులను సన్మానించటం పట్ల విమర్శలు వెల్లవెత్తుతున్నాయి. అధికారపార్టీ సమావేశంలో ఓ ప్రభుత్వ శాఖకు సంబందించిన అధికారి (ఐకేపి ఏపిఎం నల్లప్ప)కి ఏమి పని.. అయన అధికారా.. లేక.. అధికారపార్టీ కార్యకర్తనా.. అంటూ పలువురు ప్రశ్నిస్తుండటం గమనార్హం.

టిడిపి కార్యాలయంలో అధికారపార్టీ నాయకున్ని సన్మానిస్తున్న ఐకేపి ఏపిఎం నల్లప్ప.

ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్తూనే పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుదాం

- టిడిపి కార్యకర్తల సమావేశంలో ఆపార్టీ నేత ఆర్.ఆర్.రమేష్

పామిడి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్తూనే పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుదామని టిడిపి నేత ఆర్.ఆర్.రమేష్ పిలుపునిచ్చారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ఆయన తనయుడు పామిడి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సూచనల ప్రకారం పార్టీ నేత ఆర్.ఆర్.రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్.ఆర్.రమేష్ మాట్లాడుతూ ప్రజల ఆశలు ఆకాంక్షలను నెరవేర్చటమే లక్ష్యంగా చంద్రబాబునాయుడు సారాధ్యంలో కూటమి ప్రభుత్వ ఏర్పాటైందని ఈనేపద్యంలో గుంతకల్లును ఆగ్రగామిగా నిలిపేందుకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కృషి చేస్తున్నారని తెలియజేస్తూ పార్టీ ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆద్వర్యంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ పామిడిని అభివృది పథంలో నడిపిస్తామని తెలిపారు. వంద రోజుల్లోనే అద్భుతమైన పాలనను అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడుకే దక్కుతుందన్నారు. పెన్షన్ల పెంపు, మెగా డిఎస్సీ ద్వార ఉద్యోగాల కల్పనకు గ్రీన్‌సిగ్నల్, అన్నా క్యాంటిన్లను ప్రారంభించటం, ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేస్తూనే రైతాంతాన్ని మహిళలను ఆదుకోవటానికి కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామిని నిలుపుకునేందుకు అడుగులు వేస్తోందని తెలియజేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ శ్రేణుల్లో చైతన్యం తీసుకోస్తూనే అక్టోబర్ 1వ తేది నుండి ప్రతిష్టాత్మకంగా ప్రారంభం కానున్న టిడిపి క్రీయాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనావుందని ఆర్.ఆర్.రమేష్ వెల్లడించారు. ఇదిలావుండగా ఐకేపి ఏపిఎంగా నియమితులైన నల్లప్ప టిడిపి కార్యాలయానికి చేరుకుని ఆక్కడ సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించటం గమనార్హం. ఈసమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు బొల్లు శ్రీనివాసరెడ్డి, పాళ్యం నారాయణస్వామి, దాసరి లక్ష్మికాంతమ్మ, జింకల సంజీవకుమార్, బొమ్మా మోహన్, వడ్డే శివ, కుమార్, శ్రీరాములు, రాజేష్‌నాయక్, రామగిరి ఆనంద్, పల్లె శ్రీనివాసులు, కాయల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్.ఆర్.రమేష్‌ను సన్మానిస్తున్న ఆపార్టీ శ్రేణులు.

నూతన సబ్ రిజిస్ట్రార్లు బాధ్యతలు స్వీకరణ

శుభాకాంక్షలు తెలియజేసిన ఉద్యోగులు, డాక్యుమెంట్ రైటర్లు

రేపు బాధ్యతలు స్వీకరించనున్న జాయింట్-I సబ్ రిజిస్ట్రార్ రమణరావు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

తాజాగా జరిగిన స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ సబ్ రిజిస్ట్రార్ల బదిలీల్లో భాగంగా శుక్రవారం బదిలీ అయిన స్థానాల్లో నూతన సబ్ రిజిస్ట్రార్లు బాధ్యతలు స్వీకరించారు. శింగనమల సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న ఎస్.ఎం.డి యూనస్ అనంతపురం అర్బన్ జాయింట్-2 సబ్ రిజిస్ట్రార్‌గా, కర్నూల్ జిల్లాలో పనిచేస్తూ బదిలీపై శ్రీరాములు అనంతపురం రూరల్ సబ్ రిజిస్ట్రార్‌గా శ్రీరాములు, తాడిపత్రి సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తూ సెలవులో ఉన్న బసవరాజు కణేకల్ సబ్ రిజిస్ట్రార్‌గా, కర్నూల్ జిల్లా కోసిగి సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న కె.శ్రీనివాసులు రాయదుర్గం సబ్ రిజిస్ట్రార్‌గా, కణేకల్లు సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న తాయన్న ధర్మవరం సబ్ రిజిస్ట్రార్‌గా, రాయదుర్గం సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న ఇ.శ్రీనివాసులు కదిరి జాయింట్-1 సబ్ రిజిస్ట్రార్‌గా, ఆడిట్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న శ్రీరామ్‌నాయక్ సి.కె.పల్లి సబ్ రిజిస్ట్రార్‌గా, కడప చిట్స్‌లో పనిచేస్తూ చిలమత్తూరు ఇన్‌ఛార్జ్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న వెంకట నారాయణ అక్కడే రెగ్యులర్ సబ్ రిజిస్ట్రార్‌గా, చిట్స్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న నరసింహమూర్తి మడకశిర సబ్ రిజిస్ట్రార్‌గా, సి.కె.పల్లి సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న సాదిక్ యాడికి సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం డిఐజి కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న సబ్ రిజిస్ట్రార్ జలీల్ ఆడిట్ సబ్ రిజిస్ట్రార్‌గా, కర్నూల్ డిఐజి కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న సబ్ రిజిస్ట్రార్ ఐజాక్ అనంతపురం డిఐజి కార్యాలయం సూపరింటెండెంట్‌గా మూడు రోజుల క్రితం బాధ్యతలు స్వీకరించారు. ఇక రిటెన్షన్ (పనిచేస్తున్న చోటే కొనసాగింపు) అయిన గుంతకల్లు సబ్ రిజిస్ట్రార్ శమీర్ భాష, పామిడి సబ్ రిజిస్ట్రార్ రాధా రమణ అక్కడే కొనసాగుతున్నారు. నూతన సబ్ రిజిస్ట్రార్లకు ఆయా కార్యాలయాల్లోని ఉద్యోగులు, సిబ్బంది, పలువురు డాక్యుమెంట్ రైటర్లు పుష్పగుచ్చంలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక ధర్మవరం సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తూ అనంతపురం అర్బన్ జాయింట్-1 సబ్ రిజిస్ట్రార్‌గా బదిలీ అయిన రమణమూర్తి, కర్నూల్ జిల్లా ఆదోని సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తూ హిందూపురం సబ్ రిజిస్ట్రార్‌గా బదిలీ అయిన రాజశేఖర్ శనివారం బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.

అనంతపురం జాయింట్-2 సబ్ రిజిస్ట్రార్ యూనస్, రూరల్ సబ్ రిజిస్ట్రార్ శ్రీరాములకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న టి.జి.రెడ్డి ఉద్యోగులు

విద్యార్థులపట్ల అలసత్వం వహిస్తే కఠినచర్యలు తప్పవు

నాసిరకం కాయకూరలు ఎందుకువాడుతున్నారు - సిబ్బంది పై అప్రాం వ్యక్తంచేసిన ఎమ్మెల్యే శ్రావణీశ్రీ

బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

విద్యార్థులపట్ల అలసత్వం వహిస్తే కఠినచర్యలు తప్పవు నాసిరకం కాయకూరలు ఎందుకు వాడుతున్నారని సిబ్బంది పై శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ అన్నారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండలంలోని కొర్రపాడు సమీపంలో ఉన్న బాలికల గురుకుల పాఠశాలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాంగా ఎండిపోయిన ఆకుకూరలు, నాసిరకం కూరగాయలు చిన్నసైజు కోడిగుడ్లు నుచూసి సిబ్బందిపై అగ్రహం వ్యక్తంచేశారు. విద్యార్థులతో కలసి భోజనంచేసి నాణ్యతను పరిశీలించారు. అనంతరం పాఠశాల బయట ప్రాంతంలో పిచ్చి మొక్కలు గడ్డి పెరిగి ఉండడంతో హాస్టల్ భవనంలోకి పాములు విషకీటకాలు వస్తుయి. వెంటనే పరిసరాలను శుభ్రంచేయాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. హాస్టల్‌ల్లోని టాయిలెట్స్‌లో కనీసం తలుపులకు గొల్లలు లేవు, విద్యార్థులకు వేడి నీళ్ళ అందించే వాటర్ గీజర్ పనిచేయకపోవడంతో చలికాలంలో విద్యార్థుల పరిస్థితి ఏంటి అని ప్రిన్స్‌పాల్‌ను ప్రశ్నించారు. విద్యార్థులకు ఇచ్చే మందులు, శానిటరీ కిట్లు కాలం చెల్లినవి ఎందుకు వాడుతున్నారు. అనంతరం గత 7 నెలలనుండి ఆయాలకు స్వీపర్లకు జీతాలు అందలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గత వైసిపి ప్రభుత్వం నాడు నేడు అని ఆర్భాటాలు తప్ప విద్యార్థులకు ఎలాంటి వసతులు లేవని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పసుపుల నారాయణరెడ్డి, ఓబుల పతి, పొడరాళ్ళ రవీంద్ర, చిన్న ఆంజనేయులు, తహశీల్దార్ పుణ్యవతి, ఎంపిడిఓ తేజో త్స్న, పాఠశాలసిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

పాఠశాల ప్రిన్స్‌పాల్‌తో మాట్లడుతున్న ఎమ్మెల్యే బండారుశ్రావణీశ్రీ, 2భోజనాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

నేడు మహాకవి గుర్రం జాషువా జయంతి

అనంతపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో

కవి కోకిల, కవితా విశారద, నవయుగ కవి చక్రవర్తి, మహాకవి గుర్రం జాషువా 129వ జయంతి సందర్భంగా జాషువా సాహిత్య పీఠం ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9:30 గంటలకు స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రధాన గేటుకు ఎదురుగా ఉన్న గుర్రం జాషువా విగ్రహానికి పుష్ప మాలాంకరణ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతి నిధులు, అధికారులు, జాషువా సాహితీ అభిమానులు, ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం 10:30 గంటలకు కామర్స్ సెమినార్ హాల్‌లో జాషువా సాహిత్య సదస్సు ఆచార్య జి.బాలసుబ్రహ్మణ్యం ఆధ్యక్షతన జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దివాకర్‌రెడ్డి, ముఖ్య అతిథజగా హాజరవుతారు. లలిత కళా పరిషత్ అధ్యక్షులు గాజుల సుబ్రహ్మణ్య ప్రధాన వక్తగా హాజరవుతారు. జాసోవ సాహిత్య పీఠం ప్రధాన కార్యదర ఇశ హెచ్.నాగ లింగయ్య, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అకడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ నానీల నాగేంద్ర, పూజారి ఈరన్న, ఆర్ట్స్ కళాశాల తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ యోగేశ్వరనాయుడు, డాక్టర్ అంకె శ్రీనివాస్, డాక్టర్ అంకె మధనమోహన్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు హాజరవుతారు. నగరంలోని సాహితీ అభిమానులు వివిధ సంస్థల ప్రతినిధులు హాజరు కావాలని నిర్వాహకులు హెచ్.నాగలింగయ్య, డాక్టర్ నానీల నాగేంద్ర, పూజారి ఈరన్న ఒక ప్రకటనలో కోరారు.

తప్పిపోయిన ఆరేళ్ల బాలికను వెతికి తల్లిదండ్రులకు అప్పగించిన అనంతపురం పోలీసులు

- అభినందించిన జిల్లా ఎస్పీ జగదీష్

అనంతపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం మొదటి రోడ్డు శివాలయం సమీపంలో నవీన్-సౌమ్య దంపతులు నివాసముంటున్నారు. సౌమ్య స్థానిక రుద్రంపేటలో ఉన్న పుట్టింటికి వెళ్లింది. తల్లి దగ్గరకు వెళ్లిన తన్వి(6) శుక్రవారం సాయంత్రం స్థానిక రుద్రంపేటలోని శ్రీ చైతన్య పాఠశాల సమీపంలో ఆడుకుంటూ తప్పిపోయింది. ఇ అర్థగంట అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆ తల్లిదండ్రులు ఆందోళన చెందారు. రుద్రంపేట కూడలిలో విజిబుల్ పోలిసింగ్ నిర్వహిస్తున్న నాల్గవ పట్టణ ఎస్సై రాంప్రసాద్‌కు విషయాన్ని తెలియజేశారు. ప్రాథమికంగా ఆ పరిసరాలలో పోలీసులు విచారించగా, ఆ చిన్నారిని అదే ప్రాంతంలో సైకిల్ తొక్కుతున్న మరొక బాలుడు వెంట వెళ్లినట్లు తేలింది. ఒక్కసారిగా పోలీసులు ఉలిక్కి పడ్డారు. ఈ సమాచారం వెంటనే జిల్లా ఎస్పీ పి.జగదీష్‌కి చేరింది. తక్షణమే నగరంలో అన్ని పోలీస్‌స్టేషన్లు, బ్లూకోల్ట్స్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ప్రత్యేక పోలీస్ బృందాలను సైతం రంగంలోకి దింపి గాలింపు చర్యలు చేపట్టారు. రుద్రంపేట, రాంనగర్ ప్రాంతాలలో ఇళ్లిళ్లు జల్లెడ పట్టారు. గంటన్నర తర్వాత ఎట్టకేలకు రుద్రంపేట ప్రాంతంలోని ఓ ఇంట్లో ఉండటాన్ని గమనించి చిన్నారిని పట్టుకున్నారు. ఆ అమ్మాయి ఫాలోయింగ్ వెళ్లకుండా సైకిల్ తొక్కుతున్న బాలుడు కూడా తన్వి చదివే స్కూలు పిల్లవాడు కావడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. సరదాగా ఆడుకుంటూ వెళ్లి ఇంటికి తిరిగి రాలేకని స్థితిలో తప్పిపోయినట్లు పోలీసులు తెలుసుకుని చిన్నారిని ఆ తల్లిదండ్రులకు అప్పగించారు. బాలికను అప్పగించడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. చిన్నారని సురక్షితంగా అప్పగించిన అనంతపురం డిఎస్పీ వి.శ్రీనివాస్‌రావు, సిఐలు కనుమూరి సాయినాథ్, రాజేంద్రనాథ్ యాదవ్, శ్రీకాంత్, సబ్ ఇన్స్‌పెక్టర్ రాం ప్రసాద్, పోలీసు బృందాలను జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.